# GHOST STORY

ఇండియన్ ఏయిర్‌ఫోర్స్‌కు చెందిన మిగ్ ఫైటర్ విమానం హైదరాబాద్‌కు అర్ధరాత్రి సమయంలో ప్రయాణిస్తూ గగన తలంలో ఒక వింతకాంతిని ఎదుర్కొంటుంది. దాని ప్రభావం వల్ల పైలట్, విమానంలోని యంత్ర పరికరాలు తాత్కాలికంగా స్తంభించిపోయి, ఆ కాంతి దూరం కాగానే విమానం యథాస్థితికి వచ్చి బేస్‌కు చేరుకుంటుంది.

ఇది జరిగిన కొన్ని సంవత్సరాల తరువాత ఇంటర్వ్యూ కోసం అక్క స్వాతి దగ్గరకు వచ్చిన క్రాంతి అనే అందమైన అమ్మాయి అత్యవసరంగా సికింద్రాబాద్ స్టేషన్ నుండి గుంటూరు బయలుదేరుతుంది. అయితే బయలుదేరిన కొద్ది సేపటికే ట్రాక్ సరిగాలేక రైలు ఆగిపోతుంది. రైలుదిగిన క్రాంతికి దూరంగా గుట్టల్లో ఒక వింత కాంతి కనిపిస్తుంది. దానిని అన్వేషిస్తూ బయలుదేరిన క్రాంతి నొక కొత్త ప్రదేశంలో పడి ఉన్నట్లు తెలుసు కుంటుంది. అక్కడి నుండి శ్రమపడి గుంటూరుకు చేరుకుంటుంది. అక్కడ ఆమెకు పెండ్లి చూపులు ఏర్పాటై తల్లి దండ్రులు ఆదుర్దాగా ఎదురు చూస్తుంటారు. క్రాంతి తాతగారి పేరు నరసింహంగారు. సైన్సు టీచర్‌గా రిటైరయిన ఆయనకు మంత్ర శాస్త్రంలో ప్రవేశం ఉంది. క్రాంతి ఆయనకు వింతకాంతి వల్ల కలిగిన అనుభవాలను వివరిస్తుంది. అదే రోజురాత్రి క్రాంతికి తాత్కాలికంగా గోడల గుండా నడిచే శక్తి ఏర్పడి ఆశ్చర్యానికి లోనవు తుంది. పెండ్లి వారికి క్రాంతి నచ్చుతుంది.

హైదరాబాద్‌లో డాక్టర్ స్మిత్ అనే విదేశీయుడు ఆర్.యస్.డి. అనే సంస్థను స్థాపించి సంఘ సేవకుడి ముసుగులో ప్రపంచాన్ని తన గుప్పెట్లో తెచ్చుకోవటానికి ప్రయత్నాలు చేస్తుంటాడు. ఇతడి విదంబర రహస్యం దేశ విదేశాల్లో ఎంతో మంది సైంటిస్టులు పని చేస్తుంటారు. ఇతడికి గతంలో నాజీ పార్టీతో సంబంధ




# మహావాది హనుమంతరాయలు

ం ఉంది. ఇతడికి కుడి భుజం ప్రముఖ పారిశ్రామిక వేత్త గంగాధరం, ఉస్మానియా యూనివర్సిటీలో పి.జి. చేస్తున్న మెరిట్ స్టూడెంట్ ప్రభాకర్‌ను గంగాధరం కుమార్తైన చిత్ర ప్రేమిస్తుంది. ఇది సహించలేని గంగాధరం, ప్రభాకర్‌ను అపహరించి ఆర్.యన్.డిలో తాము కృత్రిమంగా తయారు చేసిన వింత కాంతికి గురి చేస్తాడు. దానివల్ల తాత్కాలికంగా మతిభ్రమించిన ప్రభాకర్‌ను గార్డ్స్ షూట్ చేస్తారు. అయితే ఆ పరిసరాల్లోనే స్థావరం ఏర్పరచుకున్న హ్యామనాయిడ్స్ అతడి రక్షించి తమ వివరాలు తెలియజేస్తారు.

ఒకరోజు రాత్రి ఇంటికి తిరిగి వస్తున్న క్రాంతిని అపహరించటానికి ప్రయత్నం జరుగుతుంది. సమయానికి భరత్ అనే యువకుడు వచ్చి ఆమెను రక్షిస్తాడు. తానొక నిరుద్యోగినని చెప్తాడు వాస్తవానికతడు ఇండియన్ ఏజంటు. ఒక అంతర్జాతీయ కుట్రను భగ్నం చేసే ప్రయత్నంలో ఉంటాడు. క్రాంతితో ప్రేమలోపట్ట భరత్ ఆమె కుటుంబ సభ్యులతో సన్నిహితత్వం పెంచుకుంటాడు. దయానంద్ అనే వ్యక్తి క్రాంతి ఫ్రెండు సుమతి ద్వారా క్రాంతితో పరిచయం కలిగించుకుంటాడు. హైదరాబాద్‌లో పారిశ్రామికవేత్త గంగాధరం వద్ద ఆకర్షణీయమైన జాబ్‌కు ఆఫర్ ఇస్తాడు. కాని క్రాంతి దానిని నిరాకరిస్తుంది. చిత్రంగా క్రాంతిని పెండ్లి చేసుకోవటానికి ఒప్పుకున్న వరుడు ప్రమాదంలో మరణిస్తాడు. ఇది క్రాంతి కుటుంబ సభ్యులకు షాక్ అవుతుంది. దయానంద్ కుటిల ప్రయత్నాలు తెలుసుకున్న సుమతిని దయానంద్ అనుచరుడు స్టీఫెన్ దారుణంగా హత్య చేస్తాడు. తనతో సంబంధం ఉన్న వ్యక్తుల దారుణ మరణానికి చింతిస్తున్న క్రాంతికి నరహింహంగారు తమ మంత్ర శక్తిని ప్రదర్శిస్తారు. మార్పుకోసం హైదరాబద్ వెళ్ళమని సలహా ఇస్తాడు. క్రాంతి, భరత్‌ల ప్రేమను గుర్తించిన నరసింహంగారు హైదరాబాద్‌లో జ్ఞానేశ్వర్ అనే వ్యక్తిని కలుసుకోమని సలహా ఇస్తాడు.

హైదరాబాద్‌కు బయలుదేరిన క్రాంతిని దోవలో ట్రెయిన్ నుండి అపహరించటానికి స్టీఫెన్ ప్రయత్నం చేస్తాడు. అయితే రహస్యంగా ఫాలో అవుతున్న భరత్ స్టీఫెన్‌ను గాయపరచి క్రాంతిని రక్షిస్తాడు. అక్క స్వాతి దగ్గరకు వచ్చిన క్రాంతి దయానంద్ ఆఫర్‌ను అంగీకరించి గంగాధరం ఇండస్ట్రీస్‌లో జాబ్‌లో చేరుతుంది.

తన పరిశోధనలో భాగంగా జ్ఞానేశ్వర్‌ను కలుసుకున్న భరత్‌కు వింత కాంతులను గురించిన ఎన్నో అద్భుత విషయాలు తెలుస్తాయి. జ్ఞానేశ్వర్ సాయంతో భారత్, క్రాంతి ఆమెకు వింతకాంతులు కనిపించిన ప్రదేశంలో అన్వేషణ జరుపుతారు. ఆ ప్రాంతాల్లో వారికి ఆర్‌యన్‌డి సంస్థ భవనాలు కనిపిస్తాయి. హ్యామనాయిడ్స్ రక్షించిన ప్రభాకర్ స్మిత్, గంగాధరం మీద పగబట్టి వాళ్ళను దెబ్బతియ్యటానికి అదే ప్రాంతాల్లో సంచరిస్తుంటాడు. తమ సంస్థ పరిసరాల్లో వాళ్ళను చూసిన స్మిత్ కలవర పడతాడు. అతని ఆదేశాల మేరకు దయానంద్ పన్నాగం వల్ల క్రాంతి హత్యానేరంలో ఇరుక్కుటుంది. గత్యంతరంలేని పరిస్థితుల్లో ఆర్‌యన్‌డి లాబ్‌లో కృత్రిమ కాంతుల ప్రయోగానికి గురై విజయం సాధిస్తుంది. దానివల్ల లభించే తాత్కాలిక అదృశ్య శక్తులతో ఆమెను ఉపయోగించుకొని ప్రపంచాధిపత్యం సాధించాలని స్మిత్ ఆశ, స్టీఫెన్ భరత్‌ను బంధించి చంపటానికి ప్రయత్నిస్తాడు. కాని భరత్ తప్పించుకొని జ్ఞానేశ్వర్‌ను కలుస్తాడు. వారికి క్రాంతి విదేశాలకు పంపబడిందనే వార్త ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఆర్‌యన్‌డి పరిసరాల్లోని కొండల్లో వారికి హ్యామనాయిడ్స్‌తో పరిచయం ఏర్పడుతుంది. ఆర్‌యన్‌డి లో రహస్యంగా శిక్షణ పొందుతున్న క్రాంతిని ప్రభాకర్ కలిసి అక్కడ జరుగుతున్న అంతర్జాతీయ కుట్రను వివరిస్తాడు. భరత్ ఆర్మీసాయంతో ఆర్‌యన్‌డి మీద కమెండో దాడి చేస్తాడు. దాన్ని వీరోచితంగా ఎదుర్కొన్న డా.స్మిత్ చివరి క్షణాల్లో క్రాంతి తీసుకొని సబ్మరీన్లో దేశాన్ని వదిలిపెడతాడు. అయితే మార్గమధ్యంలో భరత్ యుద్ధనౌక సాయంతో దాన్ని అటకాయిస్తాడు. క్రాంతి రక్షించబడుతుంది. కాని డా.స్మిత్ జాడ తెలియదు. భరత్, క్రాంతి వివాహం జరుగుతుంది.






## ముద్దు సీన్లలో నటించవద్దు

తెరపై ఎప్పుడూ ముద్దు సీన్లలో నటించవద్దని ఒకనాటి ప్రముఖ నటి మాలాసిన్హా కుమార్తె అయిన ప్రతిభకి సలహా ఇచ్చాడు సల్మాన్ ఖాన్. తెరపై ముద్దుసీన్లలో నటిస్తే జనాల్లో పలుకుబడి తగ్గిపోతుందట! మరి, తెరవెనుక ముద్దు పెట్టుకొమ్మనేమో సల్మాన్ ఉద్దేశ్యం!